# డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ధనసరి అనసూయ సీతక్క పలు అభివృద్ధి పనుల నిమిత్తం పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి

మిగతా 2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 27 | మే | 2026 ◆ పేజీలు : 4




- ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాలు, ముంపు రహదారులు, బలహీన చెరువు కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ముంపు గ్రామాలు, కట్ ఆఫ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి
- విద్యుత్ ప్రమాదాలు, పాత భవనాల కూల్చివేతలు, చెట్ల విరుగుడు ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి
- వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

# వరద విపత్తులు ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి


## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** రానున్న వర్షాకాలంలో సంభవించే వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారు లతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ గతంలో ఖమ్మం జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని పేర్కొన్నారు.వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే

మిగతా 2 లో...

# అధికారుల నిర్లక్ష్యం రైతులకు తీరని నష్టం

**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** మునేరు పరివాహక ప్రాంతంలోని తీర్థాల రామాలయం టెంపుల్ నుంచి మద్యవరిగూడెం వరకు పంట పొలాల్లో జరిగిన అగ్ని ప్రమాదం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. వేల మంది రైతులకు చెందిన పంట అవశేషాలు, గడ్డి దిబ్బలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అధికారుల నిర్లక్ష్యం, ముందస్తు జాగ్రత్తల లోపం కారణంగానే మంటలు విస్తరించాయని రైతులు ఆరోపిస్తున్నారు. భారీగా పొగలు వ్యాపించి పరిసర ప్రాంతాల్లో భయాందోళన నెలకొంది. నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ప్రకటించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సుమారు 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు రైతులు ఆరోపిస్తున్నారు.



- అధికారులకు టైంపాస్ గా మారిన ప్రజావాణి కార్యక్రమం
- గతంలో ప్రజావాణిలో పదుల సంఖ్యలో ఫిర్యాదు
- ఇప్పుడు ప్రజావాణిలో 1,2 మాత్రమే
- అధికారుల తీరుతో ప్రజావాణి కి దూరం అవుతున్న ప్రజలు
- బోనకల్ ప్రజావాణికి మొదట్లో ఉన్నంత ఆదరణ ఇప్పుడు కనిపించడం లేదు.?
- ఇకనైనా అధికారులు సమస్యలు పరిష్కరించాలి
- కోరుతున్న మండల ప్రజలు

# సమస్యలు పరిష్కరించలేని బోనకల్ ప్రజావాణి

**బోనకల్, మే 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం బోనకల్ అధికారులకు మాత్రం టైప్పాస్ కార్యక్రమంగా మారింది. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులకు మోక్షం లభించడం లేదు. ప్రజావాణి కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించకపోవడంతో ప్రజలు మళ్లీ, మళ్లీ అవే ఫిర్యాదులను ప్రజావాణిలో చేస్తున్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో రైతువేదికలో జరిగే ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగానే




నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రజావాణికి వివిధ గ్రామాల నుంచి వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదులు చేస్తే తూతూ మంత్రంగా

మిగతా 2 లో...

# వరద విపత్తులు ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.వరదల సమయంలో అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందు గానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవు తాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.సంబంధాలు తెగిపోయే గ్రామాల్లో అవసరమైన నిత్యావసర వస్తువులు ముందుగానే తగినంత నిల్వ ఉంచాలని సూచించారు. కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక వ్యక్తిని నియమించాలని ఆదేశించారు. అన్ని పెట్రోల్ బంకులను అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర ఖర్చుల కోసం సంబంధిత శాఖలకు జిల్లా యంత్రాంగం ముందస్తు నిధులు అందజేస్తుందని,వాటిని బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.చెట్లు,విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో అవసరమైన డిమార్కేషన్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు.లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని రహదారులపై గుంతలను పూడ్చాలని, తాగునీటి పైప్‌లైన్‌లకు నష్టం వాటిల్లితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.తాళ్లు,టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని,ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.వాగులు,చెరువులుఎగువ జిల్లాల నీటి మట్టాలు,ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. చెరువు కట్టల్లో బలహీనతలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వరదల అనంతరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుందని,మున్సిపల్, పంచాయతీ శాఖలు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, తాగునీటి లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో రాకపోకలు నిలిచిపోయే కట్ ఆఫ్ రహదారుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైనచోట్ల డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులను మరింతగా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు.నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలను వెంటనే డిమార్కేషన్ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, ముంపుకు గురయ్యే రహదారులను ట్రాక్టర్లతో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. కీలక ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసు సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్షణ చర్యలకు అవసరమైన అన్ని సామగ్రిపై వెంటనే ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయి బృందాల్లో స్థానిక యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. దీంతో వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం మరింత సులభమవుతుందని తెలిపారు.గురుకుల విద్యాసంస్థల్లో కూడా వరదల సమయంలో సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు అన్ని గురుకుల విద్యాసంస్థలను పరిశీలించి ఎక్కడైనా నీటి ముంపు సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరదల సమయంలో ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు విడుదలయ్యే పరిస్థితుల్లో దిగువ మండలాలకు ఇరిగేషన్ శాఖ ముందస్తుగా సమాచారాన్ని అందించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో వరద నీటి ప్రవాహ వేగం చాలా అధికంగా ఉంటుందని, దీనిని కూడా అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.రాబోయే గంటలో ఎంత మేర వరద వచ్చే అవకాశం ఉందో ముందుగానే అంచనా వేయాలని తెలిపారు.తరలించేందుకు ఇబ్బందిగా ఉండే వృద్ధులను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

(మొదటి పేజీ తరువాయి...)

ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల ఏర్పాట్లను డిఆర్డిఏ పి డి కె. శ్రీరామ్, డీపీవో రాంబాబు, డి యల్ పి ఓ విజయకుమారి, వైరా ఏసీపీ సారంగపాణి, డీఆర్‌డీఏ ఏపిడీ ఆర్. జయశ్రీ, సీఐ మధులు తదితర అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు జరగనున్న ప్రదేశాలను అధికారులు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,డిఈ శ్రీనివాసరావు, ఎస్సై రమేష్‌కుమార్, ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావు, ఏపీఎం హరినారాయణ, ఎంపీవో శ్రీలక్ష్మి ,సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి,అనుమోలు కృష్ణారావు,మాజీ సొసైటీ చైర్మన్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీను,జాన్ బాషా, వేముల వెంకటేశ్వరావు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించలేని బోనకల్ ప్రజావాణి

(మొదటి పేజీ తరువాయి...)

,నామామాత్రంగా ఉండడంతో మళ్లీ, మళ్లీ రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందుతున్నారు. గతంలో ప్రజావాణిలో పదుల సంఖ్యలో సమస్యలపై ఫిర్యాదు చేస్తే సోమవారం జరిగిన ప్రజావాణికి మాత్రం 2 సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. అవికూడా ఒకరివే కావడం గమనార్హం. ఒక ఫిర్యాదు ముష్టికుంట్ల చెరువు సమీపంలో ఉన్న కాలనీకి వర్షాకాలం నీరు ఇళ్లలోకి చేరి ఇళ్లు దెబ్బతింటున్నాయని, కాలనీకి డ్రైనేజీలను, సిమెంటు రోడ్డును వేయించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మరోకటి ఇందిరమ్మ ఇంటి దరఖాస్తు మరో గ్రామానికి బదిలీ చేయాలని కోరారు. వీటికి కనీసం అధికారులు రశీదులను కూడా అందజేయలేదు. ఇందిరమ్మ ఇళ్లు దరఖాస్తు బదిలీ ఉంటుందా? లేకుంటే అదే గ్రామంలో మంజూరు అయ్యే ఇళ్లు మరో గ్రామంలో నిర్మించుకోవచ్చా? అనే విషయం అనేకమార్లు ఎంపిడిఓ కార్యాలయాన్ని,సంబంధిత అధికారులను సంప్రదించామని కానీ సరైన సమాచారం అందకపోవడంతో ప్రజావాణిలో దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు దృష్టి చూపకపోవడంతో ప్రజావాణికి ఆదరణ కరవు అయింది. అధికారుల తీరుతో ప్రజలు ప్రజావాణికి దూరమవుతున్నారు. బోనకల్ ప్రజావాణికి మొదట్లో ఉన్నంత ఆదరణ ఇప్పుడు కనిపించడం లేదు. ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం కాకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఇప్పటికైనా అధికారులు తీరుమార్చుకోవాలని ప్రజావాణిలో సమస్యలకు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరారు.

## బాల్య వివాహాలు - బ్రతుకు ఆగం



**చింతకాని మే 26ప్రజాజ్యోతి ప్రతినిధి:** బాల్య వివాహాలు అరికట్టాలని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి గారు హాజరై గ్రామంలోని 18 సంవత్సరాల పూర్తయిన తర్వాత నే పిల్లలకి వివాహం చేయాలని, చిన్నవయసులో బాల్య వివాహాలు చేయకూడదని, బాల్య వివాహాలు చెయ్యటం చట్టరీత్యా నేరం అని, గ్రామంలోని తల్లిదండ్రులకు అవగాహన. కల్పించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం అంగన్వాడీ టీచర్ కాశీమల వెంకమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బర్తడే వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు

**చింతకాని మే26 ప్రజాజ్యోతి :** మండల పరిధిలో తిరుమలాపురం గ్రామానికి చెందిన బండి గోపినాథ్ – వర్షకుమారి దంపతులు కుమారుడు యోగేశ్వరరావు బర్త్డే వేడుకలు వారి ఇంటి ఆవరణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగేశ్వరరావు కు బర్త్ డే విషెస్ చెప్పి కేక్ కట్ చేసి,అక్షింతలేసి ఆశీర్వదించారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావడంతో పాటు, గ్రామస్తుల వ్యక్తిగత వేడుకల్లో సర్పంచ్ పాల్గొనడం గ్రామ ప్రజల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది. ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గోగుల నరసింహారావు, బండి రామారావు. బండి సైదులు. గోగుల ప్రసాద్, బండి యాకోబు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దమ్మాయిగూడెంలో ఈత చెట్లు అగ్నికి ఆహుతి

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గౌడ సంఘాల డిమాండ్
- జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ గౌడ్, కార్యదర్శి కొండం కరుణాకర్ గౌడ్



**తిరుమలాయపాలెం మే 26 (ప్రజా జ్యోతి)** తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామం లో కాల్వ కట్ట సమీపంలోని ఈత చెట్లు అగ్నికి ఆహుతి కావడం తీవ్ర కలకలం రేపింది. గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ ఈత చెట్లను ఉద్దేశపూర్వకంగా అగ్గిపెట్టి కాల్చి వేశారని ఆరోపిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కల్లుగీత కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ ఘటనపై స్పందించిన జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ గౌడ్, కార్యదర్శి కొండం కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘ సభ్యులు ఎక్సైజ్ శాఖ ఎస్సై ని గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ కార్యదర్శి రమేష్ నిర్లక్ష్యం మరియు ఆదేశాల కారణంగానే ఈత చెట్లు దగ్ధమయ్యాయని ఆరోపించారు.ఈత చెట్లు గౌడ కులస్తుల జీవనాధారమని, ఈ చెట్ల ద్వారానే అనేక కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. అలాంటి చెట్లను అగ్నికి ఆహుతి చేయడం వల్ల పర్యావరణానికి మాత్రమే కాకుండా గౌడ కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో గ్రామంలో ఉపాధి హామీ పనుల పేరుతో చెట్లను తొలగిస్తున్నారని, ఇప్పుడు వాటిని తగలబెట్టడం మరింత అనుమానాలకు తావిస్తోందని . ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోడపట్ల సతీష్ గౌడ్, దమ్మాయిగూడెం గ్రామ గౌడ సంఘ బోడపట్ల నాగేశ్వరరావు, వేంపల్లి నరేష్ గౌడ్, గౌని ఉదయ్ గౌడ్, బోడపట్ల భరత్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అంతేకాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఉన్న ఈత చెట్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గౌడ సంఘ నాయకులు కోరారు. ఈ ఘటనపై స్థానిక ప్రజల్లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## వరి వ్యర్థాలను తగలబెట్టవద్దు

- ఏవో శ్రీనివాసరావు



**సత్తుపల్లి మే26(ప్రజా జ్యోతి )**వరి వ్యర్థాలను తగలబెట్టవద్దని వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండల పరిధిలోని రామనగరం, గంగారం,నారాయణపురం గ్రామాలలో రైతులు వరి పంట పండించిన తర్వాత వరి కొయ్యలు తగలబెడుతున్నారు అని, గమనించిన ఆయన రైతులకు తగలబెట్టవద్దని సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి వ్యర్థాలను తగలబెట్టడం వలన భూమిలో ఉండే పోషక విలువలు, సూక్ష్మజీవులు,నత్రజని, పొటాషియం,భాస్వరం, భూమి స్వభావం కోల్పోతుంది కాబట్టి, తగలబెట్టవద్దని సూచించారు. అంతేకాకుండా వ్యర్థాలను తగలబెట్టడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడి,శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉందని, రైతులకు మేలు చేసే వానపాముల సైతం మృతి చెందుతా యని,రైతులు తెలియజేశారు. రైతులు ఉన్నారు.

## ఆకాల వర్షం కు నష్టపోయిన వారికి న్యాయం చేయాలి

- కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు









**నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి :** ఆకాల వర్షం కు దెబ్బతిన్నందుకు బాధితులకు నష్టపరిహారం అందించాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు కోరారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆకాల వర్షం కు దెబ్బతిన్న ఇళ్ల ను పరిశీలించారు. మంగాపురంతండా లో రైస్ మిల్లు ను సందర్శించారు. నష్టం ను పరిశీలించారు. బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వలన అనేక మంది తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఒక్క రైస్ మిల్లులో దాదాపు రూ. 10 లక్షల కు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే చేసి బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. అదే విధంగా నాచేపల్లి, బైరవునిపల్లి, మంగాపురంతండా లో ఆకాల వర్షం కు నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితుల వివరాలు నమోదు చేయించాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బాధితులకు అండగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

## జూన్ 2 చలో కొత్తగూడెం మహాధర్నా

- సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి రాజేష్ నాయక్



**సత్తుపల్లి మే26(ప్రజా జ్యోతి)** జూన్ 2 సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెం లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని, లంబాడి హక్కుల పోరాట సమితి ఎస్టి సంఘాల, ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంతమైన జే వి ఆర్ ఓ సి 1,2,3 బాంబ్ బ్లాస్టింగ్ వలన ప్రభావిత ప్రాంతంలో గల ఇండ్లు పగుళ్లు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉన్నది, పర్యావరణ కాలుష్యం వలన అక్కడ నివసించే ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారని, తక్షణమే బ్లాస్టింగ్ నిలిపివేయా లని,యంత్రాల సహాయంతో బొగ్గుని వెలికితీత కార్యక్రమం చేపట్టాలని, ప్రజల ప్రయోజనార్థం జూన్ 2న మహాధర్నాకు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అంతేగాకుండా ఓబి పనులకు పరిసర ప్రాంత యువతకు ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపి, బయట వ్యక్తులు పెట్టుకుంటున్నారని, దీని ద్వారా దీని ద్వారా నిరుద్యోగ సమస్య పెరుగుతుందని, పశుగ్రాసం కూడా కరువుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణనాయక్, స్థానికులు నాయకులు ఉన్నారు.

## వి.ఓ.ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

- సమ్మెకు మద్దతు ప్రకటించిన చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు



**బోనకల్, మే 26 (ప్రజా జ్యోతి ):** ఐ.కె.పి వి.ఓ.ఏల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జే.ఏ.సీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వి.ఓ. ఏలు సమ్మె బాట పట్టారు. రెండో రోజు మంగళవారం బోనకల్ తహశీల్దార్ కార్యాలయం ముందు వి.ఓ.ఏల సమ్మె శిబిరం వద్ద కూర్చుని వారికి మద్దతు ప్రకటించారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనం, అర్హులైన వారిని సి.సిలుగా పదోన్నతి కల్పించడం, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్.ఆర్ పాలసీ అమలు చేయడం, ఇరవై లక్షల ఆరోగ్య భీమా కల్పించడం, పని భారం తగ్గించుకోవడానికి ట్యాబ్ ఇచ్చి దానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం, జి.ఓ 58 ను సవరించాలన్న వి.ఓ.ఏల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేసి నిరవధిక సమ్మెను విరమింపజేయాలని కోరారు. మండుటెండలో మండలంలోని వివిధ గ్రామాల వి.ఓ.ఏలు ఐక్యంగా, పట్టుదలతో సమ్మె కొనసాగించడం అభినందనీయమని పల్లా కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వి.ఓ.ఎలు బోయినపల్లి దివ్య, విజయ, ఉష , మీరాబీ, ప్రమీల, రాజకుమారి, కృష్ణవృ, ఫర్జానా, రమాదేవి, ప్రసునాంబ, ఖాసిం, నాగరాజు లు పాల్గొన్నారు.

## సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో మిస్టు విద్యార్థుల ప్రతిభ



సత్తుపల్లి మే26(ప్రజా జ్యోతి )గత ఏప్రిల్ నెలలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ నిర్వహించిన డిప్లమా మొదటి సంవత్సరం,2వ సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలియజేశారు.అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల వివరములు బ్రాంచీల వారీగా మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ సిఎస్సి బ్రాంచ్ నుండిజొన్నాదుల గీతామాధురి 10.00 ఎస్ జి పి ఏ, తుమ్మ. పల్లవి 9.50 ఎస్ జి పి ఏ, సురోజు. లక్ష్మీ పూజిత 9.25 ఎస్ జి పి ఏ లు,ద్వితీయ సంవత్సరం రెండవ సెమిస్టర్ సిఎస్సి బ్రాంచ్ నుండి తిప్పర్తి. రితిక సింధు 9.88ఎస్ జి పి ఏ, మోదుగు. రవికుమార్ 9.50 ఎస్ జి పి ఏ, శ్రీరాముల. మోహన గోవిందా చారి 9.38 ఎస్. జి.పి.ఏలు,ద్వితీయ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఈసీఈ బ్రాంచ్ నుండిఉబ్బనపల్లి. ధనుష్గోపి 8.88 ఎస్ జి పి ఏ, మన్నెం.వెంకట నాగ శిరీష 8.75 ఎస్ జి పి ఏ, శీలం.హరిని 8.75 ఎస్ జి పి ఏ, కమ్మ.వరలక్ష్మి 8.63 ఎస్. జి. పి. ఏ లు సాధించారు.ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, మదర్ తెరిసా విద్యాసంస్థల ప్రెసిడెంట్ చలసాని. సాంబ శివరావు , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉదయ్ కిరణ్ భార్గవ్, వైస్ ప్రిన్సిపల్ డిప్లమో స్టడీస్ అండ్ ఐ. క్యు. ఎ. సి కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి రామచంద్ర రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

## మంగాపురం లో క్షుద్రపూజలు....!

- చేతబడి చేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి:** అర్ధరాత్రి పసుపు, కుంకమ్మ.. నిమ్మకాయలు... నాటు కోడి...ఎర్రటి అన్నం ముద్దలు..ఇంట్లో నుంచి తాంత్రిక పూజలు...తమ కు చేతబడి చేశారని బాధితులు స్థానిక పోలీస్స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా లో తేజావత్ కళ్యాణి–గిరి దంపతులకు గ్రామంలో ఓ మహిళ చేతబడి చేయించిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి ముందు మంత్రించిన నిమ్మకాయలు, పసుపు, కుంకమ, నల్లకోడి తో ఓ తాంత్రికుడు క్షుద్ర పూజలు చేశారు. గ్రామానికి · చెందిన ఓ మహిళ కూసుమంచి మండలం లోని ఓ తాంత్రికుడు కు తమ . ఫోటోలు, మా వివరాలు అందించి వారికి చేతబడి 'చేయాలని... తాంత్రికుడు కు రూ.20 వేలు ను అందించినట్లు సమాచారం. ఈ మేరకు ఇటీవల తాంత్రికుడు పూజలు వినిపిస్తుండటంతో భయమేస్తోందని... తాంత్రికుడు చేతబడి విషయం ను వారి కి అనుకూలమైన, వారితో సన్నిహితంగా ఉన్న వ్యక్తి తమకు వివరాలు అందించారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. క్షుద్ర పూజల పై సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని, తేజావత్ కళ్యాణి దంపతులు స్థానిక పోలీస్స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.

## తక్షణమే స్పందించిన సర్పంచ్ అశోక రాణి



**నెలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని మంగళవారం ఉదయం నుండి విరిగిపోయిన స్తంభాలు, వాటిలో కొత్త స్తంభాలను పునర్ధించడం, రోడ్ల పక్కన వృక్షాలను తొలగించడం వంటి పనులు సర్పంచ్ ధరావత్ అశోకా రాణి, దగ్గరుండి పనులు పరిశీలించారు. నష్టపోయిన వారి వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశించారు.అ. ఒక్క సారిగా విరుచుకుపడ్డ బలమైన గాలుల దాటికి మంగాపురం వెళ్లే రహదారిలో చెట్లు విద్యుత్ స్తంభాలు రహదారి ప్రక్కన ఉన్న వృక్షాలు . దీంతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వివిధ శాఖల అధికారులు స్థానికుల సహకారంతో రోడ్డుపై అడ్డుగాపడ్డ చెట్లను తొలగించే పనులు చేపట్టారు. జెసిపి సహకారంతో సర్పంచ్, అశోక రాణి, రోడ్లపై వృక్షాలను స్తంభాలను తొలగించారు. పలువురి ఇంటి పై కప్పు కూలిన వారిని పరామర్శించారు. వారికి జరిగిన నష్టాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. కొత్త స్తంభాలను వెంటనే పునర్ధించారు.ఈ కార్యక్రమంలో రాధా కృష్ణమూర్తి సీత నాయక్, యువజన నాయకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటార్ల వైర్ల దొంగతనం కేసులో ఒక వ్యక్తి అరెస్ట్



**చింతకాని మే 26ప్రజా జ్యోతి :**జగన్నాధపురం మరియు పందులపల్లి గ్రామ శివార్లలోని పంట పొలాల్లో రైతులు ఏర్పాటు చేసిన బోరు మోటార్ల వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు రైతులు ఫిర్యాదు చేయగా, దానిపై చింతకాని పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.ఈ రోజు నామవరం ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శీలం నాగరాజు, తండ్రి వెంకన్న నివాసం జగన్నాధపురం గ్రామం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, తాను మద్యం సేవించడం మరియు జల్సాలకు అలవాటు పడి ఈ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.అతని వద్ద నుండి దొంగతనం చేసిన వైర్లను కాల్చి పొందిన సుమారు 3.3 కిలోల కాపర్ వైర్ మరియు వాటిలోంచి కొంత వైరు అమ్మగా వచ్చిన రూ.20,000/–నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ చౌదరి గారు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ పై విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

- ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే నియంత్రించాలి





**రఘునాధపాలెం ప్రజా జ్యోతి**
మండల కేంద్రంలో మూడు వైన్ షాపులు ఉన్నాయి. షాపు యజమానులు మోటార్ సైకిల్ లపై గ్రామాలలో కూరగాయలను అమ్మినట్టు టూ వీలర్ మీద సంచులు కట్టుకొని గ్రామాలలో విచ్చలవిడిగా తిరుగుతూ మద్యం అమ్మకాలు చేపట్టుతున్నారు.ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం కాకుండా నిబంధనని అతిక్రమించి విక్రయాలు చేపడుతున్నారు. గ్రామాల్లో ఉన్న యువకులు విచ్చలవిడిగా తమ తల్లిదండ్రులతో భయపడి మద్యం విక్రయిస్తున్న వారిని ఊరు బయటకు తీసుకొని యువకులు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేపడుతున్నారు.నడిరోడ్డు లో కూర్చొని తాగుతూ వచ్చే పోయే టూ వీలర్ వాళ్ళని భయాందోళనను గురి చేస్తున్నారు.

**ఎక్సైజ్ శాఖ అధికారులు నియంత్రణ చేపట్టాలి...**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ ఈ విషయం పై రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ నందు మంగళవారం ఎస్సై కు నాయకులు వినికి పత్రాన్ని అందజేశారు. మోటార్ సైకిల్ పై విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్న వైన్స్ యజమానులపై ఎక్సైజ్ శాఖ అధికారులు తగు నియంత్రణ చేపట్టాలన్నారు. నియంత్రణ జరగనియెడల మహిళల తోటి పగలగొట్టిచ్చే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో రాంక్యాతండా గ్రామపంచాయతీ వైస్ సర్పంచ్ ధరావత్ శారద, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ధరావత లక్ష్మణ్, గుణగంటి వీరబాబు, పుప్పాల రామారావు, నాగం సూర్యనారాయణ కె,మోహన్ ధరావత్ శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపాలెం గ్రామంలో కుల పెద్దల నియామకం



**వేంసూరు, మే 26:ప్రజాజ్యోతి** మండలం అమ్మపాలెం గ్రామంలో నూతన కుల పెద్దలను ఏకగ్రీవంగా నియమించుకున్నారు. ఈ నియామకంలో భాగంగా గౌడేల్లి కొండయ్య,సాధు వెంకటేశ్వరరావు లను కుల పెద్దలగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల కమిటీ ఇంచార్జ్ కోటమర్తి. బాలస్వమి, యమ్. యస్ పి మండల అధ్యక్షుడు కిన్నెర. రత్నాకుమార్ ఆధ్వర్యంలో యమ్. ఆర్. పి. యస్. మండల కమిటీ.నూతనంగా నియమితులైన కుల పెద్దలను ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి, కుల ఐక్యతకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్దలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు కనకపూడి.రవి, మనుష, రామకృష్ణ, మల్లేశ్వరావు గ్రామస్తులు సాధు రామకృష్ణ, సాధు. రమేష్,గౌడేల్లి. తిరుమలరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన సర్పంచ్ భర్త వరప్రసాద్‌కు పరామర్శ

- ధైర్యం చెప్పిన ఎంఆర్పీఎస్ నాయకులు



**రామన్నపాలెం, మే 26 ప్రజాజ్యోతి** రామన్నపాలెం గ్రామ సర్పంచ్ కృష్ణకుమారి భర్త వరప్రసాద్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో, మంగళవారం ఆయన స్వగృహంలో ఎంఆర్పీఎస్ మండల కమిటీ నాయకులు వరప్రసాద్‌ను పరామర్శించారు.ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జ్ కోటమర్తి బాలస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పరామర్శ కార్యక్రమంలో, నాయకులు వరప్రసాద్‌ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం నుంచి కోలుకుంటున్న ఆయనకు మనోధైర్యాన్ని నింపుతూ, త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో సర్పంచ్ కుటుంబానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కిన్నెర రత్నకుమార్, జిల్లా సభ్యులు కనకపూడి రవి, విహెచ్‌పీఎస్ అధ్యక్షురాలు పర్స మనుష, సాధు రామకృష్ణ, మల్లేశ్వరావు గ్రామస్థులు పరిమి గోపి, కావూరి సతీష్, కంచర్ల బాలరాజు, కొప్పుల దేవయ్య, పరిమి శివ, జొన్నలగడ్డ రామకృష్ణ, పరిమి వీరస్వామి, పరిమి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల కొరకు వి ఓ బిల్డింగ్ భూమి పూజ



**వేంసూరు మే 26 ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశములు మేరకు మహిళా సంఘాల కొరకు విఓ బిల్డింగ్స్ ఏర్పాటు చేయుటకు వేంసూరు మండలం నందు అంబెద్కర్ నగర్ క్రాంతి విఓ లో, ప్రగతి నగర్ వణితావాని విఓ లో విఓ బిల్డింగ్స్ కొరకు గౌరవ సర్పంచ్ శ్రీ ఫక్రుద్దీన్, ఉప సర్పంచ్ శ్రీ ఎడుకొండలరావు గారిచే భూమి పూజ శంఖుస్థాపన చేయుట జరిగినది. పీఆర్ ఏఈ శ్రీ సాయి గారు, పెద్దలు నరసింహ స్వామి, నవకుమార్, శ్యామ్, గోదా చెన్నారవు, లాజర్, రాంబాబు, మారయ్య, వెంకటేశ్వరావు, రాము, శ్రీను, కృష్ణవేణి, పద్మ, ప్రమీల, సుప్రియ,మారతి, మరియమ్మ గారు పాల్గొన్నారు. ఐకేపీ ఎపిఎం కే.వి సుబ్బారావు సీసీలు ఎస్.ప్రసాదరావు, పి.కృష్ణ, ఎస్కె. షబ్బీర్, ఎమ్.ప్రసాద్, ఆర్.భాస్కర్ హాజరైనరు. మేరకు మహిళా సంఘాల కొరకు విఓ బిల్డింగ్స్ ఏర్పాటు చేయుటకు వేంసూరు మండలం నందు అంబెద్కర్ నగర్ క్రాంతి విఓ లో, ప్రగతి నగర్ వణితావాని విఓ లో విఓ బిల్డింగ్స్ కొరకు గౌరవ సర్పంచ్ శ్రీ ఫక్రుద్దీన్, ఉప సర్పంచ్ శ్రీ ఎడుకొండలరావు గారిచే భూమి పూజ శంఖుస్థాపన చేయుట జరిగినది. పీఆర్ ఏఈ శ్రీ సాయి గారు, పెద్దలు నరసింహ స్వామి, నవకుమార్, శ్యామ్, గోదా చెన్నారవు, లాజర్, రాంబాబు, మారయ్య, వెంకటేశ్వరావు, రాము, శ్రీను, కృష్ణవేణి, పద్మ, ప్రమీల, సుప్రియ,మారతి, మరియమ్మ గారు పాల్గొన్నారు. ఐకేపీ ఎపిఎం కే.వి సుబ్బారావు సీసీలు ఎస్.ప్రసాదరావు, పి.కృష్ణ, ఎస్కె. షబ్బీర్, ఎమ్.ప్రసాద్, ఆర్.భాస్కర్ హాజరైనరు.

## మోకాళ్లపై వివోఏ ల నిరసన



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**
మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం వద్ద వివోఏ ల ధర్నా మంగళవారం కి తొమ్మిదో రోజుకు చేరుకుంది మంగళవారం నిరసన కార్యక్రమంలో వివోఏలు మోకాళ్ళపై కూర్చుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వివోఏలు మాట్లాడుతూ ప్రభుత్వం గత తొమ్మిది రోజులుగా మేము చేస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి స్పందించకుండా మా పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం వివోఏల ప్రాథమిక డిమాండ్లను పరిష్కరించాలని సత్వరమే పరిష్కార మార్గం చూపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వివోఏల అధ్యక్షురాలు పగడాల కనకదుర్గ ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి రాణి వెంకటేశ్వరమ్మ జరీనా కమల సరోజిని ప్రశాంతి వరలక్ష్మి ఏడుకొండలు పద్మజ పద్మ నాగమణి హేమలత స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.